## క్లుప్తంగా

### గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ


కుంచే మమత


ఇంజేటి లక్ష్మి


సాలా మారుతికల్యాణ్


సాలా గౌతమ్

గణపవరం: ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలో గణపవరం మండలం పిప్పర నెం.1 ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నలుగురు ఎంపికైనట్టు ఎంఈఓ పుచ్చల శేషు గురువారం తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న కుంచే మమత, ఇంజేటి లక్ష్మి, సాలా మారుతి కల్యాణ్, సాలా గౌతమ్‌లు గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల సిబ్బందిని ఎంఈఓ అభినందించారు.

### టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు


టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేస్తున్న సీఐ సుభాష్

ఉంగుటూరు: స్థానిక టోల్‌ప్లాజా వద్ద గురువారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జాతీయ రహదారిపై తాడేపల్లిగూడెం, ఏలూరు వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. సీఐ సుభాష్ ఆధ్వర్యంలో ఎస్సై మణికుమార్ పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనాల్లో రూ.50 వేల మించి డబ్బు, రూ.10 వేలకు మించి గిఫ్టలను తీసుకెళ్లరాదని అన్నారు. తీసుకుని వెళ్లే నగదుకు సరైన ఆధారాలు ఉండాలన్నారు. వాహనదారులు, యాజమానులు ఎంసీసీ నిబంధనలు పాటించాలన్నారు.

### అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న కొప్పాక సొసైటీ అధ్యక్షులు చల్లగొళ్ల భూస్వామి

పెదవేగి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు కొప్పాక సొసైటీ అధ్యక్షుడు చల్లగొళ్ల భూస్వామి ఆర్థిక సాయాన్ని అందించారు. మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో ఏప్రిల్ 11న బాబా సాహెబ్ విగ్రహ ఏర్పాటుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం గ్రామంలో పర్యటించిన భూస్వామి అంకన్నగూడెం చిన దళితవాడలో నూతనంగా ఏర్పాటుచేయబోయే అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10,116 వేలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో తుమాటి కాంతారావు, మెండెం లక్ష్మణ, పానుకుమాటి రాములు పాల్గొన్నారు.

### ఘనంగా అమ్మవార్ల జాతర


అమ్మవార్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

దెందులూరు: మండలంలోని పెరుగ్గూడెం పంచాయతీ గోవిందపురం గ్రామంలో ఉప్పలమ్మ, ఎల్లమ్మ జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ సభ్యుడు యలమర్తి బాపూజీ, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### గోర్కీకి నివాళి

ఏలూరు (టూటౌన్): ప్రపంచ ప్రఖ్యాత రచయితగా కోట్లాది మందిని ప్రభావితం చేసిన అమ్మ నవల రచయిత మాక్సిం గోర్కి 156వ జయంతి కార్యక్రమం స్థానిక పవరుపేటలోని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రవి, గుడిపాటి నరసింహారావులు మాట్లాడారు. గోర్కి నిరుపేదగా పుట్టినా రచనా వ్యాసంగంతో ప్రపంచానికి ముఖ్యంగా రష్యా విప్లవానికి తోడ్పడిన ఎన్నో రచనలు చేశారన్నారు. గోర్కీ మరణించినప్పుడు నాటి రష్యా అధ్యక్షుడు స్టాలిన్ గోర్కీ శవపేటిక కాడి పట్టారని గుర్తుచేశారు. గోర్కీ అమ్మ నవల ఎందరినో ప్రభావితం చేసిందన్నారు.

# జగనన్న పాలనలోనే పేదలకు మేలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే పేదలకు మేలు జరిగిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ గుండుగొలను కార్యాలయంలో గురువారం గుండుగొలను, కోరుకల్లు, లక్ష్మీపురం గ్రామాల శ్రేణులతో ఆత్మీయ సమావేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షత నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, ప్రతిపక్షాలు కళ్లు ఉండి చూడలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని చెప్పారు. గుండుగొలనులో 3 దశాబ్దాలుగా గత ప్రభుత్వాలు పేదలకు సెంటు భూమి ఇవ్వలేదని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే రూ.35 కోట్లతో 25 ఎకరాల భూమి కొనుగోలు చేసి మెరక చేసి మౌలిక వసతులు కల్పించి 958 మందికి ఇంటి పట్టాలు అందించామని, వారి సొంతింటి కలను సాకారం చేశామని వివరించారు. గామంలో నాన్ డీబీటీ ద్వారా రూ.40 కోట్లు నవరత్నాల పథకంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డీబీటీ ద్వారా రూ.90 కోట్లు లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసి ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని చెప్పారు. గ్రామంలో రూ.4 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించి ఏన్నో ఏళ్ల విద్యుత్ సమస్యను పరిష్కారించామన్నారు. సిమెంట్ రోడ్లు, నాడు నేడు పథకం, ఆర్‌బీకేలు, సచివాలయాలు, వెల్‌నెస్ కేంద్రాలను కోట్లాది రూపాయలతో నిర్మించి ప్రజలకు సంక్షేమ పాలనను చేరువ చేశామని తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు జల్ జీవన్ మిషన్‌లో రూ.1.20 కోట్లతో 1.50 లక్షల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంకు నిర్మించామని చెప్పారు. రూ.4 కోట్లతో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పక్షాలన్నీ కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చేందుకు అమలు సాధ్యంకాని హామీలిస్తూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేందుకు వస్తున్నారని తెలిపారు. ప్రజలంతా చంద్రబాబు అండ్ కో ఉచ్చులో పడకుండా వైఎస్సార్ సీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించాలని కోరారు. జగనన్నను రెండోసారి గెలిపించడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.


గుండుగొలను ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు


హాజరైన గుండుగొలను, కోరుకల్లు, లక్ష్మీపురం గ్రామాల కార్యకర్తలు, నాయకులు



గుండుగొలనులో టీడీపీ నుంచి వాసుబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన యువకులు, వైఎస్సార్ సీపీలో చేరిన మహిళలు, పెద్దలు

**వైఎస్సార్ సీపీలో చేరికలు**

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సమక్షంలో టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో కూర్మా యోసేబు, మడతల సుధాకర్, దానం అశోక్‌లతో పాటు మహిళలు, పెద్దలు ఉన్నారు. వీరికి వాసుబాబు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు చేస్తోన్న మేలుకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని, రానున్న ఎన్నికల్లో విజయానికి తామంతా సైనికుల్లా పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మామిళ్లపల్లి జయప్రకాష్, జిల్లా నేత చిలువూరి సత్యనారాయణరాజు, ఎంపీపీ కనుమాల రామయ్య, పార్టీ రాష్ట్ర నేత నౌడు వెంకటరమణ, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుత రామారావు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మీపురం సర్పంచ్ దండు శ్రీనివాస్, నాయకులు డోకల సుబ్రహ్మణ్యం, నరసింహులు, నాగనబోయిన కృష్ణ, గొటికల మురళీ, జహీర్, నల్ల శ్రీను,గొర్లపల్లి సుధ, బర్ల రమణమూర్తి పాల్గొన్నారు.

# గ్రామ స్థాయికి పాలన జగన్ ఘనతే


గణపవరం : చిలకంపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు


గణపవరం : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, నౌడు వెంకట రమణ

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

గణపవరం: గ్రామ స్థాయికి పరిపాలన తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆయన గురువారం రాత్రి గణపవరం మండలం చిలకంపాడులో మన ఊరు.. మన వాసన్న కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల కాలంలో పేదల కోసం అమలు చేసిన పథకాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు నౌడు వెంకటరమణ, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, మండల గృహసారథుల కన్వీనర్ మద్దాల రామకృష్ణ, నాయకులు కొరుపోలు అప్పారావు, కొత్త రాజు, పూసల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పెచ్చెట్టి నారాయణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట కొండయ్య, పార్టీ రాష్ట్ర యూత్ కన్వీనర్ సంకు నాగేషు, కాపు సంఘం అధ్యక్షుడు సంకు కొండలరావు నాయుడు, సర్పంచ్‌లు కోట నాగేశ్వరరావు, మల్లంపల్లి సురేష్, దుళ్ల కుటుంబరావు, పాతంశెట్టి శ్రీను, ముచ్చర్ల వేణు, ఆదిమూలం శ్రీనివాస్, అడబాల రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.


ఉంగుటూరు : ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు

**పేదల సంక్షేమానికి పాటుపడిన జగన్**

ఉంగుటూరు: ఉంగుటూరు దళితవాడల్లో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారని, రెండోసారి జగనన్నను, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంటా శ్రీలక్ష్మీ, సచివాలయాల మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణలు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పేదల సంక్షేమం కోసం పాటు పడిన ఏకైక సీఎం జగనన్న అని అన్నారు. ఆయన పాలనలో ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మండల చాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, పార్టీ మహిళా నాయకురాలు మందా జయలక్ష్మి, చల్లాలమ్మ ట్రస్ట్ మాజీ చైర్మన్ దూసనపూడి లక్ష్మీనారాయణ, నాయకులు ముప్పర సత్యనారాయణ, కొల్లు నాగు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు


వద్లపట్ల పాఠశాల పోలింగ్ కేంద్రంలో సూచనలిస్తున్న ఆర్‌ఓ ఖాజావలి

భీమడోలు: పోలింగ్ కేంద్రాల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజల ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఏలూరు ఆర్డీఓ, ఉంగుటూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్‌ఎస్‌కే ఖాజావలి అన్నారు. భీమడోలు మండలం చెట్టున్నపాడు, ఆగడాలలంక, గుండుగొలను, వద్లపట్ల, లింగంపాడు, అంబర్‌పేట గ్రామాల్లోని సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద నమోదు చేసిన బీఎల్‌ఓ, సెక్టార్ అధికారి, ఎస్సై, తహసీల్దార్ ఫోన్ నెంబర్లను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా పగడ్బంధీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెలుగురుతో పాటు టాయిలెట్లు, ర్యాంపులను ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.వరహాలయ్య, ఎంపీడీఓ టి.స్వర్ణలత, బీఎల్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంసీసీని ఉల్లంఘిస్తే చర్యలు


ఎంసీసీపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఓ ఖాజావలి

ఉంగుటూరు: ఎన్నికల ప్రవర్తనా నియామవళి (ఎంసీసీ)ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఉంగుటూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో వివిధ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ వెంకట శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఖాజావలి మాట్లాడుతూ ర్యాలీలు, సమావేశాలు, సభల నిర్వహణ, ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటుకు అనుమతులు పొందాలన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందే విధానాన్ని వివరించారు. ఎన్నికల నోటిఫికేషన్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ప్రతి మూడు రోజులకు అభ్యర్థి లేదా అతని ప్రతినిధి ఖర్చుల వివరాలను సంబంధిత టీములకు సమర్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణల సమయం ముగిసిందని చెప్పారు. ఖర్చుల బృందం నాయకుడు ఏకేఎస్ మూర్తి మాట్లాడుతూ ఖర్చులను గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు. సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ ప్రచార వాహనాలు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీఓ శర్మ, రాజకీయ పార్టీల ప్రతినిధులు వెజ్జు వెంకటేశ్వరరావు, యలిశెట్టి పాపారావు బాబ్జి, ఉండవల్లి బాలానందం, గుత్తికొండ వెంకట కృష్ణారావు, హరి కుమార్ రాజు, వివిధ టీముల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్నకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు


అప్పనవీడులో నేను సిద్ధం.. మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


రాజుపేటలో అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెదపాడు: ప్రతిపక్షాలకు అనేక పేపర్లు, చానల్స్ ఉన్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా ఉండాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్రదుర్గాప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని నందికేశ్వరపురం, రాజుపేట గ్రామాల్లో నేను సిద్ధం–మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ లబ్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నకు మద్దతు పలకాలి**

జగనన్నకు మద్దతు పలకాలని పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ ప్రజలను కోరారు. మండలంలోని అప్పనవీడులో గురువారం నేను సిద్ధం మా ఊరు సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పన ప్రసాద్ మాట్లాడుతూ కుల మత వర్గ బేధం లేకుండా ఇంటి వద్దకే అన్ని రకాల పథకాలను అందిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారుల సమయం వృథా కాకుండా ఎలాంటి శ్రమ లేకుండా వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సంక్షేమ లబ్ధిని అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయాలి



కొవ్వలి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం

దెందులూరు: జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం అన్నారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం శర్మ అధ్యక్షతన ఆరు మండలాల్లో పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లకు మాదక ద్రవ్యాల వినియోగం, నష్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ అబ్రహం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల బారిన పాఠశాల విద్యార్థులు పడకుండా, ఆకర్షితులు కాకుండా వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉండేందుకు కమిటీలు నియమించాలన్నారు. హెచ్ఎం, పీఈటీ, సైన్స్ టీచర్ కమిటీలో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: మండలంలోని సోమవరప్పాడు గ్రామంలో శ్రీ జనార్ధనస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించారు. తొలుత ఉత్సవాల నిర్వాహకులు చలసాని శ్రీధర్ దంపతులు, గ్రామ నాయకులు మాగంటి వీరేంద్ర ప్రసాద్ (బబ్బు) దంపతులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వైదిక కార్యక్రమాల అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## క్రైస్తవ దీక్షాధారులకు అన్నదానం


గోపన్నపాలెంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: ప్రతి ఒక్కరూ దేవుని పట్ల అంకితభావం, చిత్తశుద్ధి కలిగి ఉండాలని,దేవునికి లోబడి ఆధ్యాత్మిక చింతనతో ఉంటేనే అభివృద్ధి ఉంటుందని వ్యవసాయ సలహా మండలి దెందులూరు మండల చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా నేత కొండేటి గంగాధర్‌బాబు అన్నారు. గురువారం గోపన్నపాలెం కొండేటి భవన్‌లో గోపన్నపాలెం, మసీదుపాడు, వేగవరం గ్రామాల్లో క్రైస్తవ దీక్షాధారులు 110 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కొండేటి గంగాధర్ బాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో ఆధ్యాత్మిక జీవన విధానం అతి ముఖ్యమైందన్నారు. అనంతరం మూడు గ్రామాల్లో క్రైస్తవ దీక్షాధారులు కొండేటి గంగాధర్‌బాబు దంపతులను అభినందించారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు


పోతునూరులో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దెందులూరు ఎస్సై కె.స్వామి అన్నారు. గురువారం మండలంలోని పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వామి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో నేరచరిత్ర కలిగి ఉన్న వారందరిపై నిఘా పెట్టామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించినా, సహకరించినా, ప్రోత్సహించినా అటువంటి వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైఎస్సార్ సీపీ కమిటీల్లో పలువురికి పదవులు

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా, నగర కమిటీల్లోకి పలువురు నేతలకు పదవులు కేటాయిస్తూ పార్టీ ఏలూరు నగర అధ్యక్షుడు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ ఏలూరు నగర ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి దినేష్, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏలూరు నగరానికి చెందిన మజ్జి కాంతారావు, ఏలూరు నగర ఎస్సీ కమిటీ సభ్యుడిగా లంకలపల్లి బాలును నియమించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కీలకపాత్ర పోషించాలని కోరారు.

## క్రమశిక్షణ, దాతృత్వాలకు ప్రతీక రంజాన్


దర్గాలో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు (ఆర్ఆర్‌పేట): క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతనలకు ప్రతీకగా ముస్లింలు రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా భావించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. గురువారం రాత్రి స్థానిక పిచ్చుకగుంట వద్ద ఉన్న మటన్ మర్చెంట్ షేక్ జానీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లింల పవిత్ర, దివ్య ఖుర్‌ఆన్ గ్రంథం ఏర్పడిన మాసంగా ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందిగా భావిస్తారని తెలిపారు. కులమతాలకు అతీతంగా మానవులంతా ఒక్కటే అని భోదించే ఖుర్‌ఆన్ ప్రపంచ మానవాళికి దార్శనికమని నాని అన్నారు. రంజాన్ మాసం నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పర్వదినం రోజున విశేషంగా ప్రార్థనలు చేయడంతో పాటు తాము సంపాదించిన మొత్తంలో కొంత శాతాన్ని దానధర్మాలకు వినియోగించి దాతృత్వం చాటుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమని చెప్పారు. తొలుత పిచ్చుకగుంటలోని హజరత్ సయ్యద్ యాఖూబ్ జాన్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో షేక్ జానీ, షేక్ ఇస్మాయిల్, గొలుసుల పంజా ముజావరు ఎండీ గాలబ్ అలీ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.